ప్రజాశక్తి

గురువారం 24 ఆగస్టు 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ఉయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వాకర్లు

జయహో...చంద్రయాన్

ప్రజల్లో హర్షాతిరేకాలు ● పలుచోట్ల ర్యాలీలు ● కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. బుధవారం రాత్రి పలుచోట్ల సంబరాలు చేసుకున్నారు. ర్యాలీలు నిర్వహించారు. జాతీయ జెండాతో ఊరేగారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన వర్షంలో సైతం ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ వన్‌టౌన్‌లోని ఎస్‌కెపివివి స్కూల్ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. తిరువూరులో సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు ర్యాలీ చేశారు.

శాస్త్రవేతలకు కలెక్టర్ అభినందనలు

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ అవడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దేశ ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. చంద్రయాన్ విజయవంతంతో చరిత్ర సష్టించిన దేశంగా భారత దేశం నిలిచిందన్నారు. చంద్రుని దక్షిణ ధవంపై అడుగు పెట్టిన తొలి దేశంగా మన దేశం రికార్డు దక్కించుకుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలకు ఇస్రో నాంది పలకాలని ఆకాంక్షించారు. 'జయహో..భారత్ సాహో ఇస్రో' అంటూ తన సిబ్బంది, కుటుంబ సభ్యులతో కలెక్టర్ ఆనందాన్ని పంచుకున్నారు.

'గడపగడపకూ' సమస్య

ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల మంజూరు అరకొరే
రూ.100 కోట్లు వచ్చినా ముందుకు సాగని పనులు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"గడపగడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఆయా సచివాలయాల పరిధిలో నెల రోజుల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు ప్రారంభం కావాల్సి ఉండగా, అనేక ప్రాంతాల్లో అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాలకు రూ.20 లక్షలు కేటాయించామని ప్రభుత్వం ఏడాది క్రితం ప్రభుత్వం చెప్పింది. అయితే ఆచరణలో కృష్ణాజిల్లాలో సచివాలయాలకు మంజూరైన నిధులను, ఖర్చును పరిశీలిస్తే... 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం చాలా నియోజకవర్గాల్లో 70 శాతం పూర్తయింది. అయితే కేవలం 35 శాతం నిధులకు మాత్రమే విడుదలయ్యాయి. జిల్లాలోని 508 గ్రామ, వార్డు సచివాలయాలకు రూ.101.60 కోట్లు మంజూరవ్వగా, ఇప్పటి వరకు 188 సచివాలయాల పరిధిలో రూ.37. 60 కోట్ల విలువైన 896 పనులకు మాత్రమే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కేవలం 57 పనులు మాత్రమే పూర్తయ్యాయి. 657 పనులు కొంత మేర జరుగుతున్నాయి. 181 అసలు ప్రారంభమే కాలేదు.

జిల్లాలోని 485 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 14వ ఆర్థిక సంఘం నిధుల్లో అత్యధిక భాగం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల చెల్లింపులకు సరిపెట్టేసింది. నిధుల లేమికారణంగా మైనర్ పంచాయతీల్లో అత్యవసర పరిస్థితుల్లోనూ తాగునీటి పైప్‌లైన్లు, ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. పారిశుధ్య నిర్వహణ కూడా అధ్వానంగా తయారైంది. ఈక్రమంలోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. పనులు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

ప్రతిపాదనలు అందకే జాప్యం!

ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సమయంలో వారు గుర్తించిన సమస్యల పరిష్కారానికిగాను ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వారానికి రెండు, నెలకు ఆరు సచివాలయాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని నిర్వహించి గుర్తించిన సమస్యలను సచివాలయశాఖ పోర్టల్‌లో నమోదు చేయాలి. సచివాలయ పరిధిలో చేపట్టే పనులకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే నేతృత్వంలో ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేశారు. నగర పాలక, పురపాలక కమిషనర్లు, ఎంపిడివోలను నోడల్ అధికారులుగా, పంచాయతీరాజ్ మండల స్థాయి, నగర పాలక, పురపాలక సంఘాల అధికారులు, సచివాలయ సిబ్బంది సభ్యులుగా ఉన్నారు. ఇక్కడ అనుమతి పొందిన పనులకు సంబంధించి ఎంపిడివోలు, నగర పాలక, పురపాలక కమిషనర్లు సమగ్ర పనుల నివేదిక (డిపిఆర్)ను రూపొందించాలి. డిపిఆర్ ఆమోదం పొందిన తర్వాత కలెక్టర్ అనుమతితో పనులు చేయాల్సి ఉంది. జిల్లాస్థాయిలో ప్రణాళికా విభాగానికి సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో మొత్తం 508 గ్రామ, వార్డు సచివాలున్నాయి. గడపగడపకు మన ప్రభుత్వం కింద ప్రాధాన్యతా క్రమంలో చేయాల్సిన పనులను గుర్తించి ప్రతిపాదనలు చేయాలి. ఒక్కో పనికి కనిష్టంగా లక్ష రూపాయల నుండి గరిష్టంగా రూ.20 లక్షల వరకు ఖర్చు చేయాలి. అయితే ప్రజాప్రతినిధులు ఈ నిధులకు సంబంధించిన ప్రతిపాదనల్లో జాప్యం చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో గడపగడపలో సమస్యలు అలాగే మిగిలిపోతున్నాయనే చర్చజరుగుతోంది.

వంశీ ఓటమికి కసిగా పని చేయాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి - గన్నవరం : పార్టీకి నమ్మకద్రోహం చేయడమే కాకుండా పార్టీ కార్యాలయంపై దాడి చేయించి ధ్వంసం చేయించిన ఎంఎల్ఎ వంశీమోహన్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు ప్రతి కార్యకర్తా కసిగా పనిచేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లి పరిధిలోని ఎస్ఎం కళ్యాణ మంటపంలో బుధవారం లోకేష్ సమక్షంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. అందరికీ లోకేష్ టిడిపి కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా యార్లగడ్డ వెంకట్రావుకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ

లోకేష్‌కు పోలీసుల నోటీసులు

వార్త మెయిన్‌లో






పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు కష్ణాజిల్లాలోని పార్టీ సీనియర్ నాయకులు, గన్నవరం నియోజకవర్గంలోని పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకు వెంకట్రావును పార్టీలో చేర్చుకుని ఇన్చార్జిగా నియమించినట్లు చెప్పారు. అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎటువంటి గొంతెమ్మ కోరికలు కోరరని, కార్యాలయానికి వచ్చిన వారిని చక్కగా నవ్వుతూ పలకరిస్తే ఉప్పొంగిపోతారని అన్నారు. అందరినీ కలుపుకు వెళ్లాలని (మిగతా 6లో)

యాత్రలోకి వైఎస్ఆర్ బొమ్మతో దూసుకొచ్చిన యువకుడు

ఉంగుటూరు మండలం తేలప్రోలు వద్ద లోకేష్ పాదయాత్రలోకి ఓ యువకుడు దూసుకొచ్చాడు. జీవన్ అనే యువకుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరెడ్డి బొమ్మను చేతబట్టుకుని యాత్రలోకి వచ్చాడు. 'జై జగన్...జైజై జగన్' అంటూ నినాదాలు చేశాడు. దీంతో యాత్రలో కలకలం రేగింది. పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా యార్లగడ్డ

టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా యార్లగడ్డ వెంకట్రావు



నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. కష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందిన యార్లగడ్డ వెంకట్రావు రైతు కుటుంబంలో జన్మించారు. మంచి పశు పోషకులు. పారిశ్రామిక (మిగతా 6లో)

ఖరీఫ్‌లో తగ్గిన సాగు విస్తీర్ణం

● లక్షకుగాను 69వేల హెక్టార్లలోనే సాగు
● వర్షాభావంతో జాప్యం



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ 2023 సీజన్‌లో సాగు తగ్గింది. ఈ సీజన్‌లో వరితో పాటు జొన్నలు, మొక్క జొన్న, కంది, పెసలు, మినుములు, వేరుశనగ, నువ్వులు, ఆముదాలు, పత్తి, చెరకు తదితర పంటలు సాగు చేస్తున్నా వేలాది హెక్టార్లు ఖరీఫ్ పంటల సాగుకు నోచుకోలేదు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 102637 హెక్టార్లు సాధారణ సాగు భూమి ఉంది. దీనిలో కేవలం 69516 హెక్టార్లలో మాత్రమే ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్నారు. వీటిల్లో వరి పంట సాగు దాదాపు 40 శాతం తగ్గింది. 50551 హెక్టార్ల వరి సాగుకు అవకాశం ఉండగా 30994 హెక్టార్లలోనే నాట్లు వేశారు. దీంతో పాటుగా కందుల పంట సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. 885 హెక్టార్ల విస్తీర్ణంలో కందుల సాగు చేపట్టాల్సి ఉండగా 307హెక్టార్లలో మాత్రమే సాగు చేపట్టారు. అయితే మొక్కజొన్న, పెసలు, నువ్వులు తదితర పంటలు కాస్తా ఎక్కువ శాతం విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. మొక్కజొన్న పంట 3345 హెక్టార్లకు గాను 2993 హెక్టార్లలోను, పెసలు 3321 హెక్టార్లకు గాను 2992 హెక్టార్లలో కరీఫ్ కింద సాగువుతోంది. వీటితో పాటుగా పత్తి కూడా ఎక్కువుగా సాగు చేస్తున్నారు. 42604 హెక్టార్లలో పత్తి సాగుకు అవకాశం ఉండగా 31026 హెక్టార్లలో సాగు చేపట్టారు. ఇక మినుములు 64 శాతం, వేరుశనగ 22 శాతం విస్తీర్ణంలో సాగు చేపట్టారు. సాధారణంగా చెరకు పండే 576 హెక్టార్లకు గాను 260 హెక్టార్లలో చెరకు సాగుకు రైతులు మొగ్గు చూపారు. అంటే మొత్తమ్మీద ఈ ఏడాది ఖరీఫ్ సాగు తగ్గింది. ఖరీఫ్ సీజన్‌లో పంటలకు అనుకూలంగా (మిగతా 6లో)

మాతృభాషను ప్రేమించాలి

ప్రజాశక్తి- తిరువూరు : ప్రతి విద్యార్థి మాతృభాషను ప్రేమిస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఆంగ్లం వంటి ఇతర భాషలు నేర్చుకోవాలని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం జి.ఆదిలక్ష్మి సూచించారు. బుధవారం విద్యా శాఖ ఆదేశాల మేరకు తెలుగు భాషా వారోత్సవాలలో భాగంగా పాఠశాలలో క్విజ్ పోటీలను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయులు బి.రాము, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - తిరువూరు : నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి వైద్య కళాశాలలో చదివేందుకు ఫీజు కట్టలేని నిరుపేద విద్యార్థినికి బుధవారం తిరువూరు నాగార్జున కళాశాలలో ప్రవేశపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం, ఎరుపాలెం మండలం, గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన మోదుగు సాధన చిన్న తనంలోనే తల్లిని కోల్పోయినప్పటికీ, పేదరికాన్ని అధిగమించి, పట్టుదలతో చదివి నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించింది. డాక్టర్ చదివేందుకు నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో చేరిన సందర్భంగా తొలి ఏడాది ఫీజు రూ.12 వేలు దాతలు చెల్లించారు. కళాశాల ప్రవేశ పత్రాన్ని గోపవరం పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు ఎం.రాం ప్రదీప్, జి.హనుమంతరావు నాగార్జున జూనియర్ కళాశాలలో సాధనకు అందజేశారు. ఆమె వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం మరో ఐదు వేల రూపాయలు ఇచ్చామని మిగతా సంవత్సరాలకు కూడా అవసరమైన ఫీజుని పూర్వ విద్యార్థుల సహకారంతో చెల్లిస్తామని రాంప్రదీప్ తెలిపారు.

చంద్రయాన్-3 విజయవంతం అయినందున శాస్త్ర వేత్తలకు శుభాకాంక్షలు తెలిపిన కేశినేని చిన్ని

ప్రజాశక్తి-విజయవాడ : చంద్రయాన్-3 విజయవంతం అయిన సందర్భంగా ఇస్రో శాస్త్ర వేత్తలకు స్థానిక టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాధ్ (చిన్ని) శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విక్రం లాండర్ సురక్షితంగా చంద్రుడిపై కాలు మోపిన నాలుగో దేశం భారత్ అని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం అగ్రస్తానంలో నిలవడం గొప్పవిషయమన్నారు. భారతదేశం ప్రజలందరూ గుర్వించదగిన అంశమని పేర్కొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రజలలో క్రీడా అవగాహన పెంపొందించే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అక్టోబర్ 2 నుండి నవంబర్ 8 వరకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని రాష్ట్రం అంతటా నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా జగ్గయ్యపేట మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎస్.వి.ప్రసాద్ క్రీడలకు సంబంధించిన వివరాలు, షెడ్యూల్, గ్రౌండ్స్ వివరాలను తెలిపారు. "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలు సచివాలయ స్థాయి నుండి మొదలై మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి, జిల్లా స్థాయి, చివరిగా రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

షెడ్యూల్ వివరాలు : మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి నవంబర్ 8 వరకు ఈ క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తారు. గ్రామ స్థాయిలో అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 7 వరకు ఆరు రోజులు పాటు జరగనున్నాయి, బఫర్ డేస్ అక్టోబర్ 8 నుండి అక్టోబర్ 9 వరకు. మండల స్థాయిలో అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 19 వరకు పది రోజులు పాటు జరగనున్నాయి, బఫర్ డేస్ అక్టోబర్ 20 నుండి అక్టోబర్ 21 వరకు. నియోజకవర్గస్థాయిలో అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 25 వరకు నాలుగు రోజులు పాటు జరగనున్నాయి బఫర్ డేస్ అక్టోబర్ 26 నుండి అక్టోబర్ 27 వరకు. జిల్లా స్థాయిలో అక్టోబర్ 28 నుండి అక్టోబర్ 31 వరకు నాలుగు రోజులు పాటు జరగనున్నాయి బఫర్ డేస్ నవంబర్ 1 నుండి నవంబర్ 3 వరకు నిర్వహించడం జరుగుతుందని మండల అభివద్ధి అధికారి ఎస్ వి ప్రసాద్ తెలిపారు.



ఆటల వివరాల కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

వాడి వేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అరిగెల సుందరమ్మ వారి ఆధ్వర్యంలో బుధవారం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలలో జరుగుతున్న అభివద్ధి పనుల గురించి చర్చించారు. ఇటీవల కురిసిన వర్షాలకు, మునేరు వరదలకు పొలాల్లో ఇసుక మేటలు వేసిందని, మునేరు వరదలకు పంటలు కొట్టుకొని పోయాయని ప్రభుత్వం ఆదుకోవాలని కొణతమాత్కూరు సర్పంచ్ మేడ కోటేశ్వరరావు, అంబారుపేట గ్రామానికి చెందిన నందిగామ మండలం వైస్‌ఎంపిపి అన్నం పిచ్చయ్య ఇతర ప్రజా ప్రతినిధులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఎన్.ఆర్.ఇ.జి.యస్.పనులు అంబారుపేట, ఐతవరం గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లోపభూయిష్టమైన విధానాలవలన కింది స్థాయిలో పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఇది ఎవరి లోపం వల్ల జరుగుతుందని



నందిగామ మండల పరిషత్ సమావేశం నిర్వహిస్తున్నదృశ్యం

వైస్‌ఎంపిపి అన్నం పిచ్చయ్య సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎపి అగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరి కొండారెడ్డి, జెడ్‌పిటిసి గాదెల వెంకటేశ్వరరావు (బాబు), వైస్ ఎంపిపి అన్నం పిచ్చయ్య, ఆకుల హనుమంతరావు (రంగ), డిప్యూటీ తహశీల్దార్ రిబ్కారాణి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల లో 2023 లో జాయిన్ అయిన విద్యార్థులకు బుధవారం పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తరగతులు (పారంభించారు. ఈ సందర్భంగా ఇండక్షన్ కార్యక్రమాన్ని కళాశాల పాలకవర్గ కార్యదర్శి కె రామ్మోహన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్స్‌లో 4 (బ్రాంచులు) ఉన్నాయని, పాలిటెక్నిక్ కోర్స్‌తో మంచి ఉపాధి అవకాశాలుంటాయని, ఈ టెక్నికల్ కోర్స్‌లో మంచి ప్రణాళికతో పాటు, కళాశాలలో ఉన్న ప్రయోగశాలల ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా విజయం సాధించవచ్చని తెలియ చేసారు. పాలిటెక్నిక్‌లో సబ్జక్ట్స్, పాఠ్యాంశాల ప్రాముఖ్యతను, కళాశాల విధి విధానాలను



తరగతులు ప్రారంభిస్తున్న దృశ్యం

తల్లితండ్రులకు వివరించారు. శాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొంద వచ్చునని, అంతే కాకుండా పాలిటెక్నిక్ కోర్స్‌తో గవర్నమెంట్ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని, ఇండియన్ ఆర్మీ, రైల్వే, ఎయిర్ లైన్స్, ఇరిగేషన్, ట్రాన్స్కో, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కూడా పొందవచ్చున్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం శ్రీదేవి సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై చర్చాగోష్టి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : రాష్ట్రంలో నెలకొన్న దళిత సామాజిక, ఆర్థిక,సమస్యలపై ఒక ప్రత్యేకమైన యాత్రను నిర్వహించాలని కెవిపిఎస్, ఎఐఎడబ్ల్యుయు సంయుక్తగా, "దళిత రక్షణ యాత్ర" చేయాలని నిర్ణయించారు. దీనిని అన్ని జిల్లాలల్లో, జరిపేందుకు సన్నాహక ఏర్పాట్లు చేసేం దుకు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, సెంట్రల్ సిటీ ఎంహెచ్ భవన్‌లో, ఉభయ రాష్ట్ర కమిటీలు రూపొందించిన డిమాండ్లను చర్చించేందుకు చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టి దళిత, గిరిజన, కార్మిక, ఉద్యోగ, మహిళ, యువజన, క్రైస్తవ సంస్థలు పాల్గొన్నాయి. ఈ చర్చాగోష్టి కెవిపిఎస్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసుల్లో 41 సిఆర్పిసి నోటిసులు తీసుకుని దోషులను బెయిల్‌పై బయటకు పంపటాన్ని నిలిపివేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలుచేయాలని, దళితులపై దాడులు జరిగిన సందర్భంలో



మాట్లాడుతున్న నటరాజ్

ప్రభు త్వానికి తెలియ జేసేందుకు ట్రోల్స్ నెంబర్ ప్రకటించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అలుచేయాలి. దళితులకు 1235 జీవో ప్రకారం 2 ఎకరాల శ్మశాన భూమిని కేటాయించాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలో కూడ రిజర్వేషన్లు అమలు చేయాలని, సబ్‌ప్లాన్ చట్టానికి కాలపర్మితి తొలగించి,నిధులు దారిమళ్ళించకుండా కట్టుదిటం చేయ్యాలి; దళిత, గిరిజనులకు 200 యూనిట్లు ఉచితం కరంట్ ను,ప్రాంతాలతో సంబందం లేకుండా అమలుచేయాలి ఇంకా మొదలైన డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని సంఘాల నాయుకుల ఆమోదం కొరకు ప్రవేశ పెట్టారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు జి అరుణ పోరాట సాధన కమిటికి కన్వీనర్ గా, మరో15 మందితో కమిటీ వేయటం జరిగింది.

గ్రామసభ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి, రామచంద్రుని పేట గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహించిన పనులపై గ్రామ సభలు నిర్వహించారు. మండల మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిశీలకులు డి.రవీందర్ నాయక్, మండల ఎపిఓ సంతోష్ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన పనులను చేసిన పనులను కూలీలకి చెల్లించిన నగదును తెలిపారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మొత్తం 66 రకాల పనులు నిర్వహించారని, ఉపాధి హామీ పథకంలో రోజుకు 271 వేతనం ఉండగా గ్రామంలో సరాసరి కూలి 231 చెల్లించినట్లు తెలిపారు. మొత్తం గ్రామంలో 43,622 పని దినాలు చేయగా 1 కోటి 36 లక్షల రూపాయలు కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, డి అర్ పి చందర్రావు, సొసైటీ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీనివాసరావు, గ్రామ నాయకులు జె.సతీష్, కాకనబోయిన లింగారావు, కాకనబోయిన చైతన్య, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐ హబీబ్ బాషాకు సన్మానం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: గతంలో ఇబ్రహీంపట్నం ఎస్ఐగా పనిచేసి ప్రస్తుతం రాజమండ్రిలో ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహి స్తున్న మహమ్మద్ హబీబ్ బాషా సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగో న్నతి పొందారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ముస్లిం మైనార్టీ సోదరులు హబీబ్ భాషాకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కష్టపడి చేసే తత్వంతో అంచలంచెలుగా ఎదుగుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయికి చేరిన భాష మరింతగా ఎదిగి ఉన్నత పదవులు అధిరోహించి అందరి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. దుస్సాలువ పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని,మహబూబ్ సుభాని, కరీముల్లా, సమీయుల్లా ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




సిఐని సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

టాటా ఏఐఏ నుంచి ప్రో-ఫిట్ పథకం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ లైఫ్) ఒక ప్రత్యేక అవసరాలను తీర్చే వినూత్నమైన, వ్యక్తిగతీకరించిన ఆరోగ్య పరిష్కారమైన టాటా ఏఐఏ ప్రో-ఫిట్‌ను ప్రారంభించినట్లు సంస్థ సి ఇ ఓ అమిత్ ఉపాధ్యాయ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ఈ అసాధారణమైన ప్లాన్ ఒకరి వైద్య ఖర్చులు, ఆరోగ్యం, వెల్నెస్ ప్రయోజనాల కోసం సమగ్ర కవరేజీని అందిస్తుందని అన్నారు. సంపద సష్టికి అవకాశాన్ని అందిస్తూ, ఆరోగ్య అత్యవసర నిధిగా తోడ్పడుతుందనీ చెప్పారు.. "టాటా ఏఐఏ ప్రో-ఫిట్ హెల్త్ ప్లాన్ మీరు ఎంచుకున్న వ్యవధి వరకు లేదా మీ జీవితాంతం వరకు మీకు కవరేజీని అందించడానికి రూపొందించబడింది" అని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : నేడు పాయకాపురం సబ్‌స్టేషన్ ఏరియాలో 11 కె.వి సుందరయ్య నగర్ ఫీడర్ లైన్ల మరమ్మత్తుల భాగంగా న్యూ రాజీవ్ నగర్, జర్నలిస్ట్ కాలనీ, కండ్రిక, గల ప్రాంతాల్లో ఈ నెల 24న ఉదయం 8.00 గంటల నుండి 10 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని వినియోగదారులం దరూ గమనించి సహకరించవలసిందిగా కోరారు.



జవహర్ రెడ్డి కలిసిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌సి అరుణ్ కుమార్

ప్రజాశక్తి - నందిగామ : అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సి.ఎస్) కె.ఎస్ జవహర్‌రెడ్డిని ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమారే మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సంద ర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను, డిమాండ్లను సిఎస్‌జవహర్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పలు అంశాలపై ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ చర్చించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో బిసివై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి ఉద్యోగాల సంబరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 3 తేదీలలో జరిగే జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాన్ని పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో గ్రేడ్ -1 గ్రంథాలయం సమీపంలో నిరుద్యోగ యువత చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోడె రామచంద్ర యాదవ్ అభిమానులు, విద్యావంతులు, పెద్దలు, సానుభూతిపరులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారని ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో జరిగే ఉద్యోగాల పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మట్టి ఖర్చులకు రూ.10వేలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ది కష్ణ రైతు సేవ సహకార సంఘం సభ్యుడైన మండలంలోని బూధవాడ గ్రామానికి చెందిన గుగులోతు రాజు ఇటీవల కాలంలో మతి చెందాడు. మతుని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను మతుని కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసరావు, దారావత్ బాల్య, బూడిద నరసింహారావు, సీఈవో నారాయణరావు పాల్గొన్నారు.

వైసిపి బైక్ ర్యాలీ

వన్‌టౌన్ : వైసీపీ ఆధ్వర్యంలో బెజవాడలో వైఎస్‌ఆర్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బెజవాడ గడ్డ వైసీపీ అడ్డా, వై నాట్ 175 నినాదంతో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వన్‌టౌన్‌లోని రథం సెంటర్ నుంచి బెంజ్ సర్కిల్ వరకూ జరిగిన ఈ ర్యాలీ విజయవాడ వెస్ట్, సెంట్రల్, ఈస్ట్ నియోజక వర్గాల మీదుగా సాగిన బైక్ ర్యాలీ బెంజ్‌సర్కిల్ వరకూ జరిగింది. రథం సెంటర్ నుంచి బైక్ ర్యాలీని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ ర్యాలీలో కంట్రోల్ రూమ్ వద్ద నుంచి సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, చుట్టుగుంట వద్ద ర్యాలీలో తూర్పు నియోజక వర్గ ఇంఛార్జి దేవినేని అవినాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాఘవరావు

క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షులు రాఘవరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో క్రమం తప్పకుండా మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించాలని వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షులు జన్ను రాఘవరావు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ హాలులో వ్యవసాయ, అనుబంధ శాఖలు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తే అర్హత ఉండి పథకాలు అందకపోయినా, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు, పురుగుమందుల షాపుల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 53 వేల సిసిఆర్‌సి కార్డులు కౌలు రైతులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, ఇందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం కిసాన్ పథకం కింద నిధులు జమ కానీ ఖాతాలు ఇంకా ఎనిమిది వేలు ఉన్నాయని తెలిపారు. ధాన్యం తోలిన రవాణా ఛార్జీలు కొంతమంది రైతులకు ఇంతవరకు రాలేదని పలు మండలాల చైర్మన్లు సమస్యను లేవనెత్తడంతో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీధర్ బదులిస్తూ మండలాల వారీగా రవాణా ఖర్చులు జమ కానీ రైతుల వివరాలు అందిస్తే వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేస్తామనిహామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ పద్మావతి, డిప్యూటీ డైరెక్టర్ మనోహరరావు, ఆర్టికల్చర్ అధికారి జ్యోతి, వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజారాణి, ఏడి ఎన్.మణిధర్ పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: స్థానిక పవిత్ర డిగ్రీ కాలేజీలో బుధవారం కృష్ణాజిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ) ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో న్యాయ సేవా సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కెవిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. సీనియర్ న్యాయవాది సి హెచ్.ముసలయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, త్రిబుల్ రైడింగ్ వంటివి విద్యార్థులు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి సబ్ ఇనస్పెక్టర్ యువి సుబ్రహ్మణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్, డిగ్రీ కళాశాల ఇన్చార్జ పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

రేపు గుడ్లవల్లేరు మండల సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనునట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ: పశుపోషకుల అభివృద్ధే లక్ష్యంగా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పనిచేస్తోందని పెడసనగల్లు ఎంపిఎంఎసిఎస్ అధ్యక్షులు, మచిలీపట్నం పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర అన్నారు. 2023 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలానికి 61 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.81,921 బోనస్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణుల ఆర్థిక, ఆరోగ్య అభివృద్ధికి పశుపోషణ దోహదపడు తుందన్నారు. ప్రతిఒక్కరూ పశుపోషణపై మక్కువ పెంచుకుని పాల దిగుబడిని గణనీయంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్ వైజర్ కైలా రమేష్‌బాబు, వేతన కార్యదర్శి జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభించాలని దీక్ష

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: 216 జాతీయ రహదారి అండర్ పాస్ నెంబర్ 85 నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సుల్తానగరం గ్రామస్తులు రహదారిపై నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఎ పేర్ని నాని కక్ష కట్టి నిర్మాణ పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. పేర్ని నాని చర్యలతో అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కక్ష సాధింపు ధోరణి మానుకుని వెంటనే రహదారి పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులకు సంఘీభావంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు చిట్టిబొమ్మ వనరాజు, ఈడే దాసు, రాయన శివ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కుంచె నాని, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, మాజీ జెడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర్, పట్టణ కార్యదర్శి వెంకన్న, అరిసేపల్లి బసయ్య, రాజులపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

పరిశోధనలతోనే నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రసాయన శాస్త్రంలో పరిశోధనలు, అవకాశాలపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.రామచంద్రన్ మాట్లాడుతూ గొప్ప ఆవిష్కరణలన్నీ నిరంతర పరిశోధనల వల్లే సాధ్యమవుతాయని తెలిపారు. రసాయన శాస్త్రంలో పరిశోధనలు జరగాల్సిన అవసరాన్ని తెలిపారు. పరిశోధనలను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆచార్య రామచంద్రన్‌ను రసాయన శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి, అధ్యాపకులు రవి, రాంబాబు, అనిల్ కుమార్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామచంద్రన్

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గన్నవరం

బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా నాయకులు పెద్దు వాసుదేవరావు కోరారు. బుధవారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో సీపీఐ నేతలు బస్సు యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నియంతృత్వ అప్రజాస్వామ్య, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు సన్నద్ధమవ్వాలన్నారు. ఈ నెల 25న బస్సు యాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తుందని, యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రామచంద్ర జోషి, బండారు లక్ష్మయ్య, కె విజయరావు, వెంగళ్ల శివయ్య, నందం భశ్వేశ్వరవు, జి.రామకృష్ణ, సిహెచ్.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

స్థలాలను రెగ్యులరైజేషన్ చేయండి

యనమలకుదురు వాసుల ఆందోళన

యనమలకుదరు: తాడిగడప మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్ నెం.14లోని కొండపోరంబోకు స్థలంలో గత 40 సంవత్సరాల నుంచి ఉంటున్న తమ నివేశనా స్థలాలకు పట్టాలిచ్చి, రెగ్యులరైజేషన్ చేయాలని యనమలకుదురు వాసులు బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామకంఠంలో ఉన్న కొండ లోయను మట్టితో పూడ్చి అందులో ఇళ్లు నిర్మించుకుని గత 40 ఏళ్లుగా జీవిస్తున్నామని తెలిపారు. పశువులను పెంచుకుంటూ కొంతమంది, కూలీ పనులు చేసుకుంటూ మరికొంత మంది జీవనం సాగిస్తున్నారన్నారు. తాము ఉంటున్న స్థలాలకు తూర్పు, ఉత్తర దిక్కున ఉన్న నివాస గృహాలను రెగ్యులరైజేషన్ చేశారని చెప్పారు. యనమలకుదురు గ్రామంలోని కొండపై ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం డెవలప్మెంట్ అనే పేరుతో కొంతమంది అగ్రకులస్తుల పెత్తందార్లు అధికారులపై ఒత్తిళ్లు తెస్తూ కొండపై చెట్లను నరికివేస్తూ, కొండను ప్రొక్లెయినర్‌తో తవ్వుతున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న తమను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ ఇళ్లపై కొండరాళ్లు పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని, ఇళ్లకు పట్టాలిచ్చి రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. అనంతరం వైఎస్సార్ తాడిగడప మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వీరభద్రరావు, నాగభవానీ, పి.దుర్గ, టి.జోజి, కల్యాణి, ఎం.విజయలక్ష్మి, వసంతలక్ష్మి, అంజనాదేవి, రఫీ, శివయ్య, వహీదాబేగం, ఇ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న యనమలకుదురు వాసులు

వందో శిశువుకు సత్కారం

ప్రజాశక్తి-మొవ్వ: కూచిపూడిలోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో ఈ ఏడాది తొలిసారిగా ప్రవేశపెట్టిన ఉచిత ప్రసూతి సేవల్లో జన్మించిన వందో శిశువుకు బుధవారం సత్కారం చేశారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోర్లంక గ్రామానికి చెందిన సీమల మురళీకృష్ణ, అలేఖ్య దంపతులకు రెండో పాప జన్మించగా ఆ దంపతులను వెండి వస్తువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, వైద్యులు నీలిమ, డాక్టర్ పృథ్వి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యప్రసాద్‌కు ఎమ్మెల్యే వంశీ పరామర్శ

హనుమాన్‌జంక్షన్: హనుమాన్ జంక్షన్‌కు చెందిన స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచినేని సత ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు వల్లభనేని వంశీమోహన్ బుధవారం ఆయన గృహంలో పరామర్శించారు. అనంతరం బాపులపాడు సర్పంచ్, ఉప సర్పంచ్‌గా పనిచేసిన కాకానిబాబు అరుణ దంపతులను ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బాపులపాడు ఎంపీపీ యరగొర్ల నగేష్, జడ్పిటిసి కొమరవెల్లి గంగాభవాని, అవిర్నేని శేషగిరిరావు, యర్రంశెట్టి రామాంజనేయులు, కొమరవెల్లి కిరణ్ మూర్తి తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

హనుమాన్‌జంక్షన్: లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతిభను ప్రోత్సహిస్తుందని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వీరమాచినేని రామబ్రహ్మం అన్నారు. అరుగొలను హైస్కూల్ హెచ్ ఎం దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 6నుండి 10వ తరగతి వరకు పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మేడికొండ బుచ్చిబాపయ్య సహకారంతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. తాను చదువుకున్న హైస్కూల్ అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తూ ప్రతిభను ప్రోత్సహించేందుకే ప్రతి సంవత్సరం మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్టు, హైస్కూల్ అభివద్ధికి తన వంతు సహకారంగా 7లక్షల వ్యయంతో ప్రత్యేక తరగతి గది నిర్మించినట్లు సీనియర్ లయన్స్ నాయకుడు మేడికొండ బుచ్చిబాపయ్య తెలిపారు. 15 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడంతోపాటు ఉత్తమ ఉపాధ్యాయురాలు అంబటి ఉషాకుమారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వరరావు, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి కళ్లేపల్లి నారాయణరావు, శివరామకష్ణ, గూడపాటి రత్న శేఖర్, మాకినేని శ్రీనివాసరావు, మూల్పూరి రాంబ్రహ్మం, కలపాల తాతబాబు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో దేవదాయ కమిషనర్

ప్రజాశక్తి-చల్లపల్లి: మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ బుధవారం దర్శించుకున్నారు. కమిషనర్‌కు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం కమిషనర్ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషనర్ ను సహాయ కమిషనర్ చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. దేవస్థానంలో సౌకర్యాల గురించి యాత్రికులను అడిగి తెలుసుకున్నారు.



ఈ నెల 22 నుంచి 25 వరకు

వార్డు సచివాలయాల్లో ఆధార్ మొబైల్ క్యాంప్‌లు



ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పరిధి లోని వార్డు సచివాల యాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ మొబైల్ క్యాంప్‌ను నగర ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని నగర కమిష నర్ స్వప్నిల్ దినకర్ పుం డ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్‌లను నూరు శాతం పూర్తి చేయడానికి ఆధార్ స్పెషల్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ సర్వీసును ఉపయోగించుకొని వారి వారి ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ పూర్తి చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

విజయవంతంగా వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అపెరల్ మ్యానుఫ్యాక్చరర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అద్వైత్ వస్త్ర ప్రదర్శన విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు నిఖిల్ తెలిపారు. నగరంలోని అపెరల్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నయ్‌లోని ట్రేడ్ సెంటర్‌లో జరిగిన ఈప్రదర్శనలో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వస్త్ర వ్యాపారులు పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణల నుండి దాదాపుగా 200 మంది రిటైలర్లు పాల్గొన్నారని సుమారు 250 కోట్ల విలువైన విక్రయ ఆర్డర్లు బుక్ అయ్యాయని తెలిపారు. 40వ ఫెయిర్‌లో ప్రముఖ వస్త్ర సంస్థలు పోతీస్, నాలీస్ సిల్క్, ఆర్.ఎస్.బ్రదర్స్, మైసూర్ ఎంపోరియం, కళామందిర్, కెవి టెక్స్, చంద్రన్‌టెక్స్‌టైల్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయని తెలిపారు. వచ్చే ఏడాది పెద్ద ఎత్తున నిర్వహించనున్నారని తెలిపారు.

సోనీ పూర్తి ఫ్రేమ్ కెమెరా జెడ్వీ 1 విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సోనీ కంపెనీ నుండి సరికొత్తగ జెడ్వీ ఇ1 కెమెరా నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ ఇండియా ఇమేజింగ్ బిజినెస్‌హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ తెలిపారు. ఎం.జి.రోడ్డు లోని సోనీ సెంటర్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కెమెరాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అధిక పనితీరు గల 35 ఎంఎం ఫుల్‌ఫ్రేమ్ ఇమేజ్ సెన్సార్‌తో మార్చుకోగలిగిన లెన్స్ వ్లాగ్ కెమెరా అన్నారు. సోనీ యొక్క వ్లాగ్ కెమెరా లైనప్‌లో ఎగువన ఉంచబడిన ఈకెమేరాలో అధునాతన సాంకేతికత, గొప్ప పనితీరు ఉంటుందన్నారు. తక్కువ శబ్దం, అధిక సున్నితత్వంతో కూడిన సినిమాటిక్ చిత్రాలను అందిస్తుందన్నారు. రానున్న కాలంలో సోనీ నుండి అత్యాధునిక కెమెరాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు


ప్రజాశక్తి మైలవరం : సేవా దక్పథంతో పదిమందికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ అన్నారు. లయన్ నాగులూరి రత్నబాబు తతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ప్యూరిఫైడ్ మిన రల్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను రత్నబాబు కుటుంబ సభ్యులు బుధవారం మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి వితరంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వితరణగా ఇవ్వటం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎస్ వి ఎన్ నివత రావు, మైలవరం లయన్స్ క్లబ్‌అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ నాగులూరి ఆజాద్, పలువురు ప్రజాప్రతినిధులు, లైఫ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

క్షౌరవృత్తిదారుల వినతి

ప్రజాశక్తి - తిరువూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్షౌర వత్తిదారుల షాపులకు 150 యూనిట్ల ఉచిత పథకాన్ని అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తిరువూరు పట్టణ క్షౌర వత్తిదారుల సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ పథకం అమల్లో లేకపోవడంతో తాము కరెంట్ చార్జీలు అధికంగా చెల్లించాల్సి వస్తుందని, కరోనా దగ్గర్నుంచి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, షాపులకు అద్దెలు కూడా కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. 150 యూనిట్ల ఉచిత పథకాన్ని అమలు జరిగేలా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

విద్యార్థులకు తేజేశ్వర్ ఆదర్శం

జిల్లా కలెక్టర్ డిల్లీ రావు..



తేజేశ్వర్‌ను అభినందిస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఖగోళ శాస్త్రంపై పోలాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో బంగారు పతకం సాధించిన కోదూరు తేజేశ్వర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు నిర్వహించడం ద్వారా దేశం గర్వపడే శాస్త్రవేత్తగా తేజేశ్వర్ రాణించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆకాంక్షించారు. పోలాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్‌లో బంగారు పతకం సాధించిన కోదూరు తేజేశ్వర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు నగరంలోని బందర్ రోడ్‌లో గల ఫిట్‌జీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో బంగారు పతకాన్ని అందుకోవడం గర్వకారణమన్నారు. కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయ వత్తిలో పనిచేస్తున్న కోదూరు శేఖర్ కష్ణవేణి దంపతులకు జన్మించిన తేజేశ్వర్ విద్యలో రాణిస్తూ ఫిట్‌జీ కళాశాల ఆధ్వర్యంలో రూపొందించిన గోల్డెన్ ఐ మార్గదర్శకత్వం మద్దతు కార్యక్రమం ద్వారా తేజేశ్వర్ తన విజయప్రస్థానాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఖగోళ శాస్త్రంలో మొదటి దశలో ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ కు క్వాలిఫై అయి ముంబాయిలో నిర్వహించిన ఓరియెంటేషన్ కం సెలక్షన్ క్యాంపులో విజయం సాధించి అంతర్జాతీయ ఒలింపియాడ్‌కు ఎంపిక అయ్యారన్నారు. ఒలింపియాడ్‌లో 50 దేశాలు పాల్గొనగా మనదేశం నాలుగు బంగారు పతకాలను ఒక వెండి పతకాన్ని సాధించడం జరిగిందన్నారు. బంగారు పతకం సాధించిన తేజేశ్వర్ మనరాష్ట్రానికి చెందినవారు కావడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో తేజేశ్వర్ మరిన్ని విజయాలను సాధించి అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తగా రాణించాలని డిల్లీరావు కోరారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత కె.తేజేశ్వర్ ఫిట్ జీ కళాశాల డైరెక్టర్ పి.రమేష్ బాబు, ప్రిన్సిపాల్ సంపత్, హెచ్ఓడిలు ఎల్.పవన్, సిహెచ్.సాయి రామ్, గోపీ కష్ణ, శివరామ కష్ణ, తేజేశ్వర్ తల్లితండ్రులు కె.శేఖర్, కె.కష్ణవేణి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన



సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ల జాబితాపై సిబ్బంది చేస్తున్న డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతున్న తీరును నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల జాబితాను ఇంటింటికి వెళ్లి నిశితంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు వంటి వాటి ప్రక్రియను స్వయంగా కమిషనర్ పరిశీలించారు. ఫారం-6, 6ఎ, 7, 8 ఫారాలను అందించి దరఖాస్తులను స్వీకరించి మొబైల్ యాప్‌లో అప్ లోడ్ చేసే విధానాన్ని ఆయన దగ్గరుండి పరిశీలించారు. ప్రధానంగా ఒకే డోర్ నెంబర్‌లో ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని, జీరో డోర్ నంబర్ ఉన్న వాటిని జంక్ క్యారెక్టర్లు ఉన్నవాటిని ప్రత్యేకంగా పరిశీలించారు. 100 పై బడిన వారి ఓటర్ల వయస్సు దవీకరణ పత్రాలను పరిశీలించారు, స్వీకరించిన జాబితాను ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించారు. ఈ కార్యాక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, సూపర్‌వైజర్, బిఎల్ఓలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అమోఘం

కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు



చంద్రయాన్-3ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూస్తున్న కెబిఎన్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అమోఘమని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంగా ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ భారతీయ పరిశోధనా సంస్థ ఇస్రో అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటుందన్నారు. అందులో భాగంగా తాజాగా చంద్రయాన్-3 విజయవంతంగా తన లక్ష్యాన్ని పూర్తి చేసుకుంటుందని వివరించారు. విద్యార్థులు తమ తమ రంగాలకు సంబంధించిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆవిష్కరణలను తెలుసుకొని వాటిపై పట్టు సాధించాలన్నారు. చంద్రయాన్-3 విజయం భారతీయులందరి విజయమని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ. కష్ణవేణి, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, అధ్యాపకులు సిహెచ్ నాగభూషణం, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భోజనం ఏర్పాటు



మెగాస్టార్ బర్త్‌డే వేడుకల సందర్భంగా బహుమతుల అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయం నందు చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా శ్రమనే ఆయుధంగా, సాధారణ స్థాయి నుండి అసాధారణ స్థాయికి ఎదిగి సేవే లక్ష్యంగా ప్రేమే మార్గంగా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌లు ప్రారంభించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పద్మభూషణ్ డాక్టర్ కొణిదల చిరంజీవి మరెన్నో పుట్టినరోజులు చేసుకో వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో కేక్ కటింగ్, పేద పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాశం సుజాత, మాకినీడు నీరజ, పోతురెడ్డి అనిత, యెనుముల ఆదినారాయణ మూర్తి, వలవల రాంబాబు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్, చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ టీమ్ జి.వి రావు, కిరణ్, అర్జున్, ఈశ్వర్, రాముతో పాటుగా న్యూ జనరేషన్ ఆర్గనైజేషన్ కార్యాలయం ఇన్చార్జ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేడు నందిగామలో జాబ్ మేళా..

ప్రజాశక్తి - నందిగామ : ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యం లో గురు వారం నందిగామ కెవిఆర్ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. సుమారు 17 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

టంగుటూరి జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా గ్రంథాలయ అధికారి పి.సంపత్‌కుమార్ నివాళులర్పించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు 23-ఆగస్టు 1872 వ, సంవత్సరంలో మదరాసు ప్రెసిడెన్సీ (ఇప్పటి ప్రకాశం జిల్లా), ఒంగోలు నగరం లోని వినోదరాయునిపాలెం అనే గ్రామంలో సుబ్బమ్మ మరియు గోపాలకష్ణయ్య అనే దంపతులకు జన్మించారు. ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ఆయన సేవలందించారని గుర్తుచేశారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని రెండో సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రహదారి నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరంలో ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్ల బాధ్యత కీలకం

ప్రజాశక్తి - మైలవరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సచివాలయ కన్వీనర్ల బాధ్యత ఎంతో కీలకమని అందరూ ఐకమత్యంగా పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలో ఉన్న సచివాలయాల కన్వీనర్లకు బీమా నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ తమ కార్యకర్తకు ఇవ్వని విధంగా వైసిపి ప్రభుత్వం సచివాలయ కన్వీనర్‌లందరికీ బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు సచివా లయ కోఆర్డినేటర్లు పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాల న్నారు. త్వరలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరి శీలకులు పడమట సురేష్ బాబు, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ భార్గవి, ఎంపిపి లక్ష్మీ ప్రసన్న రాణి, జడ్పిటిసి తిరుపతిరావు పాల్గొన్నారు.

వైసిపి బైక్ ర్యాలీకి తరలివెళ్లిన శ్రీనన్నదళం సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైనాట్ 175 పేరుతో బుధవారం ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో పలువురు తరలివెళ్లారు. కొత్తపేటలోని శ్రీనన్నదళం కార్యాలయం వద్ద నుంచి ఈ ర్యాలీని పోతిన వరప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న నాయకత్వంలో పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో శ్రీనన్న గెలుపు తథ్యమని అన్నారు.

బందరులో మందుల మాఫియా

వైద్యుని సిఫార్సు లేకుండానే విక్రయాలు



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: పైసలుంటే చాలు వైద్యుని సిఫార్సుతో పని లేదని, ఎంతటి రోగాన్నైనా ఖరీదైన మందుతో నయం చేస్తామంటూ మచిలీపట్నంలో మందుల మాఫియా రాజ్యమేలుతుంది. వైద్యుని సిఫార్సు లేకుండానే మెడికల్ షాపు నిర్వహకులు మందులు అమ్మేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. దీంత మెడికల్ షాపుల వ్యాపారం మూడు సిరప్లు, ఆరు టాబ్లెట్స్‌లా సాగుతోంది. నగరం, పరిసర ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్ల దగ్గరకి వెళ్తే డాక్టర్ ఫీజు ఖర్చువుతుందని భయపడి మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారు. రోగాన్ని, రోగ తీవ్రతను బట్టి డోస్ ఇవ్వాల్సి ఉన్నా యాంటిబయాటిక్స్ లాంటివి ఇష్టం వచ్చినట్లు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అంతే కాదు కొన్ని షాపులు అచ్చంగా వయాగ్రా వంటి మందులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఇదిలా ఉంటే కొన్ని మందుల షాపులలో ప్రెస్క్రిప్షన్ చూపిస్తే ఎడాపెడా రేట్లు వడ్డిస్తూ ఎంఆర్పి కంటే ఎక్కువ ఛార్జ్ చేసి అపైన డిస్కౌంట్ ఇచ్చినట్లు తప్పుడు బిల్లులు ఇస్తున్నారు. వినియోగదారుడు ఈ విషయాన్ని పసిగడితే పాత స్టాకు, కొత్త స్టాక్ అంటూ బురిడీ కొట్టిస్తున్నారు. కాగా కొన్ని మందుల షాపుల్లో షాపు లైసెన్స్, ఫార్మాసిస్ట్ సర్టిఫికెట్లు కొందరివైతే వాటితో మరి కొందరు వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇంటర్ పాసవని వ్యక్తులు వివిధ మందుల దుకాణాల్లో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. తలనొప్పి, జ్వరం, ఒళ్లనొప్పులు, తదితర సమస్యలకు మందుల షాపులకు వస్తే వారికి నచ్చిన మందులిచ్చి పంపేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఏ ఒక్క మందుకి కూడా బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి లక్షలలో పన్నులు షాపుల యజమానులు ఎగ్గొడుతున్నారు. మందులను విక్రయించే మెడికల్ షాపుల నిర్వాహకులు ఎక్కువ కమీషన్లు వచ్చే మందులను ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై రోగులకు అమ్ముతున్నారు. ఇందుకు గాను ప్రతీ మందుకి రెండు నుంచి ఐదు రెట్లు లాభాలు గడిస్తున్నట్లు సమాచారం. మరి కొద్ది మంది మెడికల్ షాపుల నిర్వాహకులు అమ్మే మందులకు అనుమతులు లేవని తెలుస్తోంది. నాణ్యతా లోపంతో హెరీల్సేల్ వ్యాపారులు రిటైలర్లకు మందులు సరఫరా చేస్తున్నారు. ఈ మందుల ధరలు 50 నుంచి 70 శాతం అసలు కంటే తక్కువతో రేటుతో సరఫరా అవుతాయని బ్రాండెడ్ వాటితో కలిపి అమ్ముతున్నారని సమాచారం.

మందుల షాపుల నిర్వాహకుల తీరు దొరికితే దొంగ లేదంటే దొర అన్న చందంగా తయారైంది. ఒకవేళ డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేపడితే, మెడికల్ షాపుల్లో తనిఖీలు ఉన్నాయని మెడికల్ అసోసియేషనుకు (అధ్యక్ష, కార్యదర్శులకు) డ్రగ్ అధికారులకు సంబంధించిన సమాచారం ముందుగా అందుతుందని తెలుస్తుంది. వెంటనే మందుల షాపుల నిర్వాహకులు షాపులను మూసివేసి, తనిఖీలు ముగిసిన తరువాత మరలా షాపులు తెరుస్తున్నారు. లైసెన్స్ నుండి రెన్యువల్ దాక అంతా డబ్బుతోనే నడుస్తుందని విమర్శలు ఉన్నాయి. మందుల షాపు నిర్వాహకులు ప్రతీ నెలా సంబంధిత అధికారులకు మామూళ్లు ఇస్తున్నామని ఆరోపణలు చేయడంపై స్థానికుల నుండి సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నగరంలో జరుగుతున్న మందుల మాఫియాపై దష్టి పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మెడికల్ దుకాణాలపై కొరడా ఝులిపించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

రేపు సత్యాగ్రహ దీక్ష చేపట్టి తీరుతాం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: దివిసీమ రైతాంగ సమస్యలపై ఈ నెల 25 వ తేదిన పులిగడ్డ ఆక్విడెక్టుపై తలపెట్టిన సత్యాగ్రహ దీక్ష ఎట్టి పరిస్థితుల్లో కొనసాగుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. దీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ పి జాషువాను కోరారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆయన కలిసి బుధవారం



వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేపట్టబోయే దీక్షకు అనుమతులు మంజూరుపై పోలీసుశాఖ నుండి ఎటువంటి స్పష్టత రాకపోవటంతో జిల్లా ఎస్పీని కలిశామన్నారు. అయితే పులిగడ్డ ఆక్విడెక్ట్ బలహీనంగా ఉన్న కారణంగా మరో ప్రాంతంలో దీక్ష చేసుకోవాలని ఎస్పీ సూచించారని చెప్పారు. పోలీసు శాఖ నుండి ఎటువంటి నిరాకరణ లేదని కేవలం ఇరిగేషన్ శాఖ అధికారులు దీక్షకు అనుమతులు నిరాకరిస్తున్నారు తెలిపారు. స్థానిక డిఎస్పీతో కలిసి ఎక్కడ దీక్ష చేయాలో పరిశీలిస్తాం అన్నారు. జగన్ పాలన సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. అతివష్టి, అనావష్టి రెండింటితో దివిసీమ రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. తాను చేపట్టబోయే దీక్షకు అనుమతులు ఉన్నా, లేకున్నా సత్యాగ్రహ దీక్ష కొనసాగుతుందన్నారు. పోలీసు అనుమతులు ఇవ్వని పక్షంలో దిక్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం

ఉయ్యూరులో ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

చంద్రయాన్- 3 విజయవంతం కావడం పట్ల బుధవారం ఉయ్యూరులో స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, వాకర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి విజయోత్సాలు జరిపారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా జాతీయ జెండాలు చేతబూని మేరా భారత్ మహాన్, శాస్త్రవేత్తలకు అభినందనలు అంటూ కేరింతలు కొట్టారు. అంతరిక్షంలో భారత్ ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించిందని, భారత్ శాస్త్రవేత్తలు తమ సత్తా చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, పూర కిషోర్, బ్రహ్మేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు ఇస్మాయిల్, సత్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు పోరుబాటను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చల్లపల్లి: మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నేతత్వంలో ఈనెల 25వతేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి పులిగడ్డ అక్విడెక్టు వద్ద జరిగే సామూహిక సత్యాగ్రహం, రైతుపోరుబాటను విజయవంతం చేయాలని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మాజీ డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సాయంత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్లో గోడపత్రికలు ఆవిష్కరించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యం కారణంగానే డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా మారిందనీ, కొద్దిపాటి వర్షాలకే పంటలు ముంపుకు గురై రైతాంగం నష్టపోయిందన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు సరికదా, కనీసం ఉచితంగా విత్తనాలు కూడా అందించలేదని విమర్శించారు. డ్రైనేజీల అభివద్ధికి టెండర్లు తీసుకున్న వారు మురుగుకాల్వల్లో తూతూ మంత్రంగా మందులు చల్లారనీ, కొన్నిచోట్ల రైతులే స్వచ్ఛందంగా గుర్రపుడెక్క తొలగించుకున్నారని తెలిపారు. వర్షాకాలానికి ముందుగా డ్రైనేజీల్లో పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సమస్యలు ప్రస్తావిస్తే ఎదురుదాడి చేస్తున్నారనీ, విమర్శలు చేయటం మాని రైతులకు ఏం మంచి చేయాలో ఆలోచన చేయాలనీ, డ్రైనేజీలను అభివద్ధి పరచాలని డిమాండ్ చేశారు. గత ఏడాది సైతం శ్రీనివాసరావు అనే వ్యక్తి మూడు కోట్ల రూపాయల కాంట్రాక్టు తీసుకుని సకాలంలో పనులు సరిగా చేయలేదన్నారు రైతుపోరుబాట కార్యక్రమంలో పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని రైతాంగానికీ, ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, జల్లూరి ప్రసాద్, రావి చిట్టి, తాతా ప్రదీప్, గోవాడ చంటి, దేవభక్తుని గోపాలకష్ణ, పరిశె మౌళి, మోర్ల శివ, షేక్ సిలార్, అనగాని నాగేశ్వరరావు, కోనేరు శ్రీనివాసరావు, బందెల రాఘవులు, రాజులపాటి శ్రీనివాసరావు, భాషా తదితరులు పాల్గొన్నారు.

'వైసిపిలో చేరింది టిడిపి నేతలు కాదు'

ప్రజాశక్తి-చల్లపల్లి

అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వైసీపీ కండువాలు కప్పిన వారెవరూ టిడిపి చెందిన వారు కాదని టిడిపి నేతలు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పురిటిగడ్డ, పాత నడకుదురు నుంచీ టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైసీపీలో చేరినట్లు వైసీపీ వారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని తెలిపారు. వైసీపీ వారు పోస్టు చేసిన ఫొటోలో 35 మంది కూడా లేరు..35 కుటుంబాలు పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటన్నారు. రహదారి సమస్య గురించి ఎమ్మెల్యే దగ్గరకు తీసుకువెళ్లి వారికి కండువాలు కప్పించినట్లు తెలుస్తోందన్నారు. గతంలోనూ ఇళ్లస్థలాలు ఇప్పిస్తామని చెప్పి ఇతర గ్రామం నుంచీ వచ్చి నివసిస్తున్న వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీ వారు వైసీపీలో చేరారని దుష్ప్రచారం చేశారని గుర్తు చేశారు. వైసిపి దిగజారుడుతనానికి ఇది నిదర్శనమనానరు. ఈ సమావేశంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.7 లక్షలతో రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల: మండలంలోని కృష్ణాపురం గ్రామ పంచాయతీ గౌడ్‌పాలెంలో నూతనంగా రూ.7 లక్షలతో నిర్మించిన రోడ్డును కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హారిక బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, మహేష్, నాయకులు యార్లగడ్డ శివ, బంద్రపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హారిక

ఓగిరాల ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు



ఓగిరాల ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమిటీ సభ్యులు

హనుమాన్ జంక్షన్: మనిషికి మనిషి సహాయం చేసుకుంటూ ప్రకృతితో మమేకమై జీవించడం పల్లెల్లో మనకు కనిపించే జీవనప్రమాణం ప్రస్తుతం పల్లెలు ప్రాభవాన్ని కోల్పోతున్న తరుణంలో తమ గ్రామానికి పూర్వ వైభవం తీసుకవచ్చేలా ఓగిరాల గ్రామానికి చెందిన మిత్రబందం ఓగిరాల ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో సంస్థను స్థాపించారు. ఓగిరాలలో బుధవారం ఓగిరాల ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎం.వీ.ఎన్. రాయుడు, కొండపావులూరి కష్ణప్రసాద్, అలూరు వేణుగో పాలశ్రీనివాస్, మేడికొండ రామకష్ణ, పాలడుగు సురేష్, చెరుకూరి రామకష్ణ, మేడికొండ సత్యన్నారాయణ, వైట్ల వాసు మిత్రబందం ఓగిరాల ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. మెదటి సేవా కార్యక్రమంగా ఓగిరాల గ్రామానికి చెందిన గుళ్లపల్లి శ్రీనిజకు చదువు నిమిత్తం 80 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పిల్లల సుఖసంతోషాల కోసం సర్వస్వం ధారపోసి స్వగ్రామంపై ఉన్న మమకారంతో ఇక్కడే నివసిస్తున్న గ్రామంలోని వద్ధ దంపతులకు, ఒంటరి వద్ధులకు సమయానికి అల్పాహారం, భోజనం, వైద్యసహాయం అందించడం, ఎంపిక చేసిన పేద విద్యార్థులకు ఫీజు చెల్లించి గ్రామాన్ని 100శాతం అక్షరాస్యత సాధించడం, పశుసంపద వద్ధికి సహకారం, సాంప్రదాయక వ్యవసాయ పద్ధతులను పెంపొందించేందుకు సహకారమందించడం, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటం లక్ష్యాలుగా పల్లెటూరికి పూర్వ వైభవం తెచ్చేందుకు కషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఓసీటీ ద్వారా గ్రామాభివద్ధికి, పల్లెటూరి పూర్వ వైభవం తెచ్చేలా కషి చేస్తున్న మిత్ర బందాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. ప్రవాసాంధ్రులు కూడా తమ వంతు సహకారమందిస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.ఎన్.రాయుడు, కొండపావలూరి కష్ణప్రసాద్,అలూరు వేణుగోపాలశ్రీనివాస్,మేడికొండ రామకష్ణ, పాలడుగు సురేష్, చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా యార్లగడ్డ

రంగంలో అడుగుపెట్టి అమెరికాలో ఐటి సంస్థలు స్థాపించడం ద్వారా ఆర్థికంగా స్థిరపడ్డారు. 2019లో వైసిపిలో చేరి గన్నవరం నియోజకవర్గ బాధ్యతలు చేపట్టారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. టిడిపి నుండి గెలిచిన వంశీ వైసిపి పంచనచేరడం తదితర పరిణామాల నేపథ్యంలో యార్లగడ్డ మౌనంగా ఉండిపోయారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న బచ్చుల అర్జునుడు అకాల మృతితో ఇన్చార్జి పదవి ఖాళీ అయ్యింది. ఈక్రమంలో యార్లగడ్డ టిడిపివైపు అడుగులు వేశారు. చంద్రబాబు తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేస్తానని చెప్పారు. ఆ వెంటనే చంద్రబాబు నుండి యార్లగడ్డకు పిలుపురావడం, ఆయన వెళ్లి కలవడం జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో యార్లగడ్డను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే ఆయన టిడిపిలో ఉన్న గ్రూపులను ఏవిధంగా కలుపుకుపోతారో వేచి చూడాలి. అలాగే వైసిపి నుండి వచ్చిన ఆయన అనుయాయులను టిడిపి నేతలు ఎంత వరకు స్వీకరిస్తారో చూడాలి.

ఖరీఫ్‌లో తగ్గిన సాగు విస్తీర్ణం

ఉన్న భూముల్లో దాదాపు 42 శాతం సాగుకు నోచుకోలేదు. ఇప్పటి వరకు 102637 హెక్టార్ల సాధారణ పంట విస్తీర్ణంలో కేవలం 68 శాతం మేర మాత్రమే పంటలు వేశారు. అయితే వరి నాట్లు జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడా కొనసాగుతానే ఉన్నాయి. మొక్కజొన్న పైరు చిన్న మొక్కల దశ నుండి మోకాలు ఎత్తు వరకు వివిధ దశల్లో ఉంది. పప్పు ధాన్యపు పైర్లు శాఖీయోత్పత్తి దశ నుండి పరిపక్వ దశ వరకు ఉన్నాయి. ప్రత్తి పంట శాఖీయోత్పత్తి దశలో ఉంది. పైర్లలో ఇప్పటి వరకు పురుగులు, తెగుళ్ళ వలన సమస్యలు ఏమీ తలెత్తలేదు. అయితే ప్రత్తి పంటలో మాత్రం అక్కడక్కడ రసం పీల్చే పురుగుల ఉనికి ఉన్నప్పటికీ ఆర్థిక పరంగా నష్ట పరిమితికి దిగువ స్థాయిలోనే ఉన్నట్లు గమనించామని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాకా నాగమణెమ్మ తెలిపారు. మరో వైపు ఎన్టీఆర్ జిల్లాలో వర్షా భావం ప్రభావం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ 2023 సీజన్‌లో ఇప్పటి వరకు జులై మాసం మినహా జూన్, ఆగస్టు మాసాల్లో సాధారణ వర్షపాతం కన్నా సరాసరి 83.6 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ తక్కువ వర్షపాతం కారణంగా వివిధ పంటలు విత్తడంలో కొంత జాప్యత నెలకొందని నాగమణెమ్మ పేర్కొన్నారు.

వంశీ ఓటమికి కసిగా పనిచేయాలి

యార్లగడ్డకు సూచించారు. ఏదైనా సమస్య వస్తే సీనియర్ నాయకులు, తాను పరిష్కరిస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు కష్టాలు, బాధలు పడ్డారని, ఇకపై అవి ఉండవని అన్నారు. ఇప్పుడు నియోజకవర్గానికి సమర్ధుడైన, తెలివైన, మంచితనం కలిగిన కొత్త నాయకుడిని మీకు అప్పగించామని పేర్కొన్నారు. మన అజెండా ఒక్కటే.. వంశీని ఓడించడం...అందరూ కసిగా పనిచేస్తే ఆయన ఓడిపోవడం ఖాయమన్నారు. యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి జెండాను రెపరెపలాడించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు వెళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్ష కార్యదర్శులతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర సాగిందిలా...

చిన్న అవుటపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర పెద్ద అవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు మీదుగా అంపాపురం చేరుకుంది. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, యువకులు స్వాగతం పలికారు. ఇప్పటివరకు మొత్తం 2553.5 కిలో మీటర్ల మేర యాత్ర సాగింది. బుధవారం 11.2 కిలో మీటర్లు సాగింది.

నేటి పాదయాత్ర వివరాలు

ఉదయం 8 గంటలకు అంపాపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం. 8.15 గంటలకు అంపాపురంలో, 9 గంటలకు కోడూరుపాడులో, 9.45 గంటలకు వీరవల్లిలో, 11 గంటలకు రంగన్నగూడెంలో స్థానికులతో సమావేశమవుతారు. 11.45 గంటలకు పట్టిసీమ కాల్వను సందర్శిస్తారు. ఒంటిగంటకు సింగన్నగూడెంలో గౌడ సామాజికవర్గీయులతో భేటీ అవుతారు. 1.45 గంటలకు మల్లవల్లిలో భోజన విరామం ఉంటుంది. సాయంత్రం 4 గంటలకు మల్లవల్లి నుంచి పాదయాత్ర కొనసాగింపు. 4.15 గంటలకు మల్లవల్లిలో స్థానికులతో, 4.45 గంటలకు మల్లవల్లి బిసి కాలనీలో బిసిలతో, 6.45 గంటలకు కొత్తమల్లివల్లిలో ఆయిల్ ఫామ్ రైతులతో భేటీ అవుతారు. 7.15 గంటలకు పాదయాత్ర నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. 7.25 గంటలకు మీర్జాపురంలో స్థానికులతో మాటామంతీ ఉంటుంది. 8.25 గంటలకు మీర్జాపురం శివారు విడిది కేంద్రంలో బస చేస్తారు.

నేటి తరానికి టంగుటూరి స్ఫూర్తిదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ లు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కీర్తి శేషులు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించిన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అయన సేవలను చిరకాలం గుర్తించుకునేలా ప్రభుత్వం ఒక జిల్లాకు అయన పెట్టడం జరిగిందన్నారు. స్వాంతంత్ర్య ఉద్యమం సమయంలో అయన చురుకైన పాత్ర వహించారన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి, ఒక్కొక్క వారం ఒక్కొక్కరి వద్ద ఆశ్రయం పొంది చదువులను పూర్తిచేసుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన రోజుల్లో రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ గోపాల కష్ణయ్య దంపతులకు జన్మించారన్నారు.


నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, తదితరులు

ఆరుగురు పిల్లల్లో ప్రకాశం ఒకడు, తండ్రి మరణించడంతో పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చిందన్నారు. అటువంటి పరిస్థితుల్లో చదువును కొనసాగిస్తూ స్వాంతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవలు అందించి జిల్లాను అభివద్ధి బాటలో నడిపేందుకు సమిష్టి కషి చేద్దామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రజనీ కుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. ఉమాదేవి, కో ఆర్డినేషన్ విభాగం సూపరింటెండెంట్ సి.హెచ్. దుర్గా ప్రసాద్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు 15 వేల గృహాలను సిద్ధం చేయండి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : గహప్రవేశాలకు 15 వేల 127 గహాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గహ నిర్మాణాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ లు బుధవారం ఎంపిడిఓ లు, తహిసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, గహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30వ తేదీ నాటికి 15 వేల 127 గహ నిర్మాణాలను పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్ధం చేసే లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఇప్పటికే 15,016 గహాలను పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్ధం చేయగా తుది దశలో ఉన్న మిగిలిన గహాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గహ నిర్మాణ శాఖ ద్వారా జగనన్న కాలనీలలో నిర్మించిన గహాలకు విద్యుత్, నీటి సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు.

సిపి కార్యాలయంలో టంగుటూరి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : స్వాతంత్ర్య సమర యోధు లు, ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి వేడుకలు బుధ వారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టంగు టూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఇన్‌చార్జ్ నగర పోలీస్ కమిషనర్ జి.వి.జి. అశోక్ కుమార్ పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప దేశ భక్తి కల్గిన టంగుటూరి ప్రకాశం పంతుల జీవిత చరిత్రను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి డిసిపి ఎం.రవీంద్రబాబు, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య, సిఎస్‌బి, సిసిఆర్‌బి, సిపిఒ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిపి

పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలోని జిల్లా కారాగారలో ఖాళీగా ఉన్న ఒక మేల్ నర్సింగ్, ఆర్డేర్లీ ఒక డ్రైవర్, ఒక ఎలెక్ట్రీషియన్, ఒక స్వీపర్ పోస్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు కారాగారం పర్యవేక్షకులు హంసా పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మేల్ నర్సింగ్, స్వీపర్ పోస్టులకు నెలకు 12 వేల రూపాయలు, డ్రైవర్, ఎలెక్ట్రీషియన్ పోస్టులకు నెలకు 15 వేల రూపాయలు వేతనం చెల్లిస్తారని తెలిపారు. వివరాలకు http://ntr.ap.gov.in వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. దరఖాస్తులను జిల్లా కారాగారం విజయవాడలోని కార్యాలయంలో ఈనెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలిపారు.

కొండ ప్రాంతాల్లో జెసి పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ బుధవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. పలువురు అధికా రులతో కలసి 46వ డివిజన్ పరిధిలోని పలు వీధులు, కొండ ప్రాం తాల్లో పర్యటిం చారు. 46వ డివిజన్ చిట్టీనగర్ పరిధిలోని ఎస్ఎస్ కాలేజ్, కెఎల్.రావు పార్క్, కుమ్మరి సెంటర్ ప్రాంతాల్లో ఇళ్ల రెగ్యులరైజేషన్ పనుల గురించి వివరాలను అడిగితెలుసుకున్నారు.


కొండ ప్రాంతంలో పర్యటిస్తున్న వెలంపల్లి, జెసి, తదితరులు

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S. No.60/2022

Between:
Smt. Raparla Harshini. ....Plaintiff.
And:
Sri. Raparla Nishanth. ...Defendant.
To
Sri. Raparla Nishanth, S/o Nethaji Babu, Dr.No.15-227, S. V. S. Nagar, Mylavaram village & Mandal, Krishna District, now N.T.R. District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff for grant of maintenance and fer other reliefs against you. The plaintiff alse filed a petition in I.A. No. 540/2022 in O.S. No. 60/2022 for attachment of the plaint schedule properties before Judgment. The above suit and petition are posted to **dt.12-9-2023** for your appearance before the above said Honourable court. On that day you have to appear before the above said Henourable court either in person or through an advecate duly authorised by you at **10:30 A.M.**, failing which, the suit and petition will be decided in your absence basing on the material available on record.

(BY ORDER)

Adurti Vasudev,
Advecate for the Petitioners- Plaintiffs
Vizianagaram.

Vizianagaram.
Date:19-8-2023.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్ 179/2020

షేక్ కనమల చెరువు జిలాని ...వాది
వర్సెస్
షేక్ ఫాతిమున్ ...ప్రతివాది
టు,
షేక్ ఫాతిమున్, భర్త ఖాదర్ వలి,
వయసు 68 సం, డోర్ నెం 17-4-61/4,
పెజోని పేట, విజయవాడ సిటీ-520011,
కృష్ణా జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 29-08-23దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 29-08-2023దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)

తేది :23-08-2023
వాయిదా తేదీ 29-08-2023 ఇట్లు
ఎస్.ఎం.బాష,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో
ఐ.ఎ. నం. 835/2022 ఇన్ ఐ.ఎ. నం. 438/2014 ఇన్ ఒ.యస్. నం. 69/2014

బిట్వీన్:
పెచ్చెట్టి నరసింహమూర్తి మరియు అనదర్
-పిటీషనర్స్/ పిటిషనర్లు
మరియు
1. పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ (డైడ్)
2. పెచ్చెట్టి శ్రీరామమూర్తి (డైడ్)
-రెస్పాండెంట్సు/ రెస్పాండెంట్లు

ప్రపోజుడు పార్టీలు:
3. పెచ్చెట్టి చంద్రకళ, భర్త: దొమ్మేటి నాగేశ్వరరావు, చుట్టుగుంట, విజయవాడ, 4. గంగా కళాజ్యోతి, భర్త: వినయ్, తండ్రి: పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ, చుట్టుగుంట, విజయవాడ. 5. పెచ్చెట్టి శ్రీనివాస్‌కుమార్, తండ్రి: వెంకట సత్యనారాయణ, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ. 6. పెచ్చెట్టి శ్రీ లక్ష్మి, తండ్రి: వెంకట సత్యనారాయణ, చుట్టుగుంట, విజయవాడ. 7. దొంగ మీనాక్షి, భర్త: శ్రీనివాసరావు, హౌసింగ్ బోర్డు కాలనీ, పాలకొల్లు.

పై నం. పిటిషన్లో రెస్పాండెంట్లు నం.లు 1, 2 చనిపోయినందున వారి వారసులైన 3 నుండి 7 వరకు రెస్పాండెంట్లు అయిన మిమ్ములను ఈ దావాలో చేర్చు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికి తీసుకోకుండా కాలయాపన చేసినందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. కాబట్టి **దీ. 1-9-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు వ్యక్తిగతంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో పై పిటిషన్ మీ పరోక్షముగా తీర్మానించబడును.

డి.సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, పాలకొల్లు
సెల్: 98491 73674
పాలకొల్లు
23-8-2023

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో
ఐ.ఎ. నం. 832/2022 ఇన్ ఒ.యస్. నం. 69/2014

బిట్వీన్:
పెచ్చెట్టి నరసింహమూర్తి మరియు అనదర్
-పిటీషనర్స్/ వాదులు
మరియు
1. పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ (డైడ్)
2. పెచ్చెట్టి శ్రీరామమూర్తి (డైడ్)
-రెస్పాండెంట్సు/ ప్రతివాదులు

ప్రపోజుడు పార్టీలు:
3. పెచ్చెట్టి చంద్రకళ, భర్త: దొమ్మేటి నాగేశ్వరరావు, చుట్టుగుంట, విజయవాడ, 4. గంగా కళాజ్యోతి, భర్త: వినయ్, తండ్రి: పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ, చుట్టుగుంట, విజయవాడ. 5. పెచ్చెట్టి శ్రీనివాస్‌కుమార్, తండ్రి: వెంకట సత్యనారాయణ, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ. 6. పెచ్చెట్టి శ్రీ లక్ష్మి, తండ్రి: వెంకట సత్యనారాయణ, చుట్టుగుంట, విజయవాడ. 7. దొంగ మీనాక్షి, భర్త: శ్రీనివాసరావు, హౌసింగ్ బోర్డు కాలనీ, పాలకొల్లు.

పై నం. దావాలో ప్రతివాదులు 1, 2 లు చనిపోయినందున వారి వారసులైన 3 నుండి 7 వరకు రెస్పాండెంట్లు అయిన మిమ్ములను ఈ పిటిషన్‌లో చేర్చు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికి తీసుకోకుండా కాలయాపన చేసినందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. కాబట్టి **దీ. 1-9-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు వ్యక్తిగతంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో పై పిటిషన్ మీ పరోక్షముగా తీర్మానించబడును.

డి.సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, పాలకొల్లు
సెల్: 98491 73674
పాలకొల్లు
23-8-2023

నదీ తీర గ్రామాల అభివృద్ధిపై దృష్టి : కలెక్టర్



నదీ తీర ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజబాబు, ఎమ్మెల్యే రమేష్

ప్రజాశక్తి-అవనిగడ్డ: నాగాయలంక మండల పరిధిలోని ఎదురుమండి దీవుల గ్రామాల అభివద్ధికి కషి చేస్తామని జిల్లా కలెక్టర్ పి రాజబాబు హామీ ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుతో కలిసి ఎదురుమండి దీవుల్లో ఎదురుమండి ఏలి చెట్ల దెబ్బ నాచుగుంట గ్రామాలను సందర్శించారు ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల సమస్యలు అధికంగా ఉన్నాయని ఆ గ్రామాల ప్రజలకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే రమేష్ బాబు జిల్లా కలెక్టర్ రాజబాబు తో పాటు వివిధ శాఖల అధికారుల దష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి వెంటనే సంబంధిత శాఖల వారికి రాతపూర్వకంగా తెలియజేసి ఈ గ్రామాలలో సమస్యలను పరిష్కారాన్ని కషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినా ఎదురు మొండి ఏటి మొగ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 143 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు కష్ణానది దిబ్బలు కోతకు గురి కావడంతో శాశ్వతంగా పనులు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు అయ్యాయని వెంటనే ఆ పనులు చేయడానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ గ్రామాల ఫారెస్ట్ పరిధిలో ఉండటంతో రహదారి నిర్మాణానికి సమస్యలను పరిష్కారానికి కొంచెం ఆటంకం ఏర్పడటంతో ఆ శాఖ అధికారుల కూడా పిలిచి ఆ సమస్యలను రెండు మూడు రోజుల్లో కానీ వారం రోజుల్లో శాశ్వత పరిష్కారం లభించే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ఈ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వివిధ శాఖ అధికారులతో పర్యటించి ఆరోజు రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేయడం ఆ పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా పలు సమస్యలను ఎటువంటి ఆటంకం ఎదురైనా ఆ గ్రామాల అభివద్ధికి తను ముందు కషి చేయాలని ఒక ఆలోచన చేయడం జరిగిందన్నారు నేడు ఈ నదీ ప్రాంతాల్లోని గ్రామాలలోని ఇంటింటికి మూడుసార్లు తిరిగి వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేయాలని సంకల్పంతో పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లడంతో కలెక్టర్ వెంటనే స్పందించి ఆ గ్రామాలలోనూ తమతో పాటు మమేకమై పలు సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి కషి చేస్తారని హామీ ఇవ్వడం చాలా ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు గ్రామాల అభివద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఎదురు మండి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం విద్యార్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామంలోని వైద్యశాల సచివాలయం పాఠశాలలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు జడ్పిటిసి మోకా బుచ్చిబాబు మండల పార్టీ కన్వీనర్ బో గాది శేషగిరిరావు స్టేట్ అవుట్సోర్సింగ్ డైరెక్టర్ మద్ది చిన్న అవనిగడ్డ పంచాయతీ ఉప సర్పంచ్ గాజుల జయ గోపాల్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఫారెస్ట్ పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ సిఆర్ రావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రముఖ గణిత శాస్త్రవేత్త డాక్టర్ సి.ఆర్.రావు మృతి తనను ఎంతగానో కలిచి వేసిందని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ సి.ఆర్.రావు తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానించడానికి హైదరాబాదులో వారిని కలిసి సంభాషించే అవకాశం తనకు లభించింది అన్నారు తమ ఆహ్వానాన్ని మన్నించి తిరుపతి వచ్చి అప్పటి రాష్ట్రపతి ప్రాణం ముఖర్జీ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారని అదేవిధంగా విజయవాడ లో కలెక్టర్ బంగ్లా ఉన్న వీధికి సి ఆర్ రావు మార్గాన్ని నామకరణ చేశారని గుర్తు చేశారు ఆయన మరణం తెలుగు జాతికి తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు.



సిఆర్ రావుకు నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్

సహ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలోని 26 జిల్లాల్లో సమాచార హక్కు చట్టం అమలుకు జిల్లా సమన్వయ కమిటీలను జిల్లా కలెక్టర్లు నియమించటానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర భూమిశిస్తుశాఖ ప్రధాన కమీషనర్ ను ఆదేశిస్తూ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఉయ్యూరుకు చెందిన స.హ. చట్టం కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు చేసిన ఫిర్యాదుపై, లోకాయుక్త పై ఆదేశాలను జారీచేశారు. ఖచ్చితంగా జిల్లా కలెక్టర్లు అమలు చేసేవిధంగా తగిన సముచితమైన ఆదేశాలను జిల్లా కలెక్టర్లకు జారీచేయాలని లోకాయుక్త తన ఆదేశాలలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం- 2005ను సమర్ధవంతంగా అమలు చేయటానికిగానూ 26 జిల్లాలలో, జిల్లా సమన్వయ కమిటీలను ఆయా జిల్లాల కలెక్టరు ఏర్పాటు చేయాల్సివుంది. ఆ కమిటీలో సభ్యులుగా సమాచార హక్కు చట్టం అమలు కోసం జిల్లాలో ఇద్దరు స.హ. చట్టం కార్యకర్తలను జిల్లా కలెక్టర్లు నియామించాల్సి ఉంది.

టిడిపి నేతలపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి నేతలపై గుడివాడ వైసిపి నాయకులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు కొడాలి నాని, వల్లభనేని వంశీలను చంపుతాననడమే కాక, సీఎం జగన్ మోహన్ రెడ్డి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నారా లోకేష్, అయ్యన్నపాత్రుడు బుద్దా వెంకన్న, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట్రావుపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని గుడివాడ పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, పార్టీ రాష్ట్ర నేతలు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను మరియు జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించడమే చంద్రబాబు ,లోకేష్ అంతిమ లక్ష్యమని, సమన్వయం పాటించకుండా వైసీపీ శ్రేణులు కూడా రెచ్చిపోతే ఏం జరుగుతుందో అందరికీ తెలుసని వైసీపీ నేతలు అన్నారు. చంద్రబాబు, లోకేష్ కు దమ్ము ధైర్యం ఉంటే గుడివాడ, గన్నవరంలో పోటీ చేయాలనీ వైసిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, మాదాసు వెంకటలక్ష్మి, చుండూరి శేఖర్, వల్లూరు పల్లి సుధాకర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, మూడేడ్ల ఉమా పాల్గొన్నారు.



టిడిపి నాయకులపై ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

రోడ్లపై పశువులను నియంత్రించండి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ పట్టణంలో గోవులను గో యజమానులు రోడ్డు మీదకి వదిలివేయడంతో గోవులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది పడటంతో ఆ సమస్యను ప్రభుత్వాధికారులకు వినతి పత్రం ద్వారా గుడివాడ పట్టణ జనసైనికులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకష్ణ మాట్లాడుతూ మనదేశంలో గోమాతను ఎంతో పవిత్రంగా పూజిస్తారని అలాంటి గోమాతలను రోడ్లమీద వదిలేయడం వల్ల చెత్త చెదారం ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు తినడం వల్ల గోవుల ఆరోగ్యం క్షీణిస్తుందని అదేవిధంగా రోడ్లు మీద పడుకోవడం వల్ల వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఈ విషయాన్ని గుడివాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. అదేవిధంగా గో యజమానులకు కూడా నా యొక్క విన్నపం అని దయచేసి మీ గోవుల్ని రోడ్డు మీదకి రాకుండా చూడాలని కోరారు. అవి రోడ్డు మీదకి రావడం వల్ల ఆటోలు బస్సులు గుద్దుకోవడం వల్ల తీవ్ర రక్తస్రావంతో నోరులేని మూగజీవాలు ఇబ్బందులు పడుతున్నాయని మళ్లీ అలాంటివి జరగకుండా చూడాలని కోరారు.



మహిళపై మెరైన్ కానిస్టేబుల్ దాడి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: బందరుకోట గ్రామానికి చెందిన కుక్కల ఇందిరపై మెరైన్ కానిస్టేబుల్ కొక్కిలిగడ్డ రాజ్‌కుమార్ బుధవారం దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఇద్దరి మధ్య కొంత కాలంగా సరిహద్దు తగాదా జరుగుతుంది. అయితే ఈ విషయమై బాధితురాలు ఇందిర ఈ నెల 14వ తేదీ జిల్లా ఎస్పీ పి.జాషువాని కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది. సమస్య పరిష్కరించాలని మచిలీ పట్టణం పోలీస్ స్టేషనుకు ఎస్పీ అప్పగించారు. పోలీసు స్టేషనులో కూడా బాధితురాలిపై కొక్కిలిగడ్డ రాజ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశాడని, అధికారులు ఎవ్వరూ దానిని ఖండించే ప్రయత్నం చేయలేదని తెలుస్తుంది. అదే అలుసుగా తీసుకుని, ఏకంగా కుటుంబంపై దాడికి పాల్పడి విచక్షణారహితంగా గాయపరిచాడని ఆవేదన వ్యక్తం చేసింది. గాయాలపాలైన మహిళ మచిలీపట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అధికారుల అండ చూసుకుని పదేపదే దాడికి పాల్పడుతున్న కొక్కిలిగడ్డ రాజ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరుతుంది.



గాయపడిన మహిళ

ఘనంగా టంగుటూరి జయంతి

ప్రజాశక్తి-మొవ్వ: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే తెలుగు భాష వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో తెలుగు భాషకు ఆద్యులైన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.సాయికుమార్ ప్రసంగించారు. **ప్రజాశక్తి-గన్నవరం:** బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు విష్ణుమూర్తి మాట్లాడారు. గన్నవరం పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పన్యారం విష్ణుమూర్తి, గోపవరాజు సత్య పవన్‌కుమార్, మామిళ్ళపల్లి నాగసుబ్బారావు, చదలవాడ వెంకట శివ నాగేశ్వరరావు, నండూరి శర్మ, ఈవని అనంత నారాయణ, శలాక రాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పంచాయతీ ఇఒ పేర్ని మాధవేంద్రరావు, గ్రామ పెద్దలు రావి చంద్రశేఖర్ (చిట్టి) పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రేడ్-1 శానిటరి ఇన్స్పెక్టర్ కలతోటి సుధాకర్, వార్డ్ సభ్యుడు షేక్ సిలార్ పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీడీవో చిన రాట్నాలు, లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, లుక్కా పిచ్చయ్య, లుక్కా శ్రీనివాసరావు, ఘంటసాల కన్నయ్య, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** పెదపారుపూడి తాసిల్దార్ కార్యాలయం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి డిప్యూటీ తాసిల్దార్ వాణి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు అజయ్‌కుమార్, విఆర్వోలు వెంకట్, ఆనంద్‌రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** మండల కార్యాలయంలో టంగుటూరికి మండల పరిషత్ అధ్యక్షురాలు కాసానియా సుప్రజ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మహేష్, కొడమంచిలి మండల సూపరింటెండెంట్ రాజు పాల్గొన్నారు.



గన్నవరంలో...



చల్లపల్లిలో...



పెదపారుపూడిలో...



బోనస్‌ను అందజేస్తున్న మిల్క్ యూనియన్ ఛైర్మన్ ఆంజనేయులు

పాడి పశువుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాడి పశువుల ఆరోగ్యసంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. బుధవారం మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏఓన్ స్టేషనరి వర్కర్స్‌కు 40 వేల సేమన్ డోస్‌లు చేసినందుకు గాను బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతులకు పశు పోషణ లాభసాటిగా ఉండాలనే దఢ సంకల్పంతో మేలు జాతి పశువులు ఉత్పత్తి లక్ష్యంగా కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు మేలు జాతి సెమన్‌ను నామ మాత్రపు రుసుముతో ఏటా రెండు కోట్ల రూపాయలు అదనపు భారం పడుతున్నా, పాడి రైతుల పశువులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మేలు జాతి సెమన్‌ను అందించుటకు గాను ఇప్పటి వరకు సుమారుగా 60 మంది వర్కర్స్‌ను నియమించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, పి అండ్ జి.ఎం జి. అనిల్ కుమార్, స్టేషనరి వర్కర్స్ సమితి సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపక బృందం

ఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాలలో ఎంపికలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 23 - 24 సంవత్సరానికి గానూ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ డ్రైవ్‌లో మొదటిగా లుమినా డేటా మాటిక్స్ అనే ఇంటర్నేషనల్ కంపెనీ వారు కళాశాలలో ఉన్నటువంటి ఫైనల్ ఇయర్ విద్యార్థులు మొత్తం 175 మంది హాజరవగా వారిని వివిధ పద్ధతుల్లో గ్రూప్ డిస్కషన్ గాని రిటన్ టెస్ట్ మరియు హెచ్ ఆర్ రౌండ్ కండక్ట్ చేసి అందులో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులను కంపెనీ వారు ఎంపిక చేశారు. వీరందరికీ వాళ్ళ నాలుగో సంవత్సరం పూర్తయిన పిదప వచ్చి కంపెనీలో జాయిన్ అవ్వాల్సిందిగా అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మహేంద్ర మరియు ప్రిన్సిపల్ డాక్టర్ రామకష్ణ అలాగే ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్ సెలక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు.

రాణిగారితోటలో కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : దండమూడి బిక్షావతి కుట్టుశిక్షణా కేంద్రాన్ని బుధవారం రాణీగారితోటలోని సుదర య్య గ్రంథా లయం సెంటర్‌లో ఎంబివికె నాయకులు పి విజయ,కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ మాట్లడుతూ విజయవాడలోని ఎంబివికె ఆధ్వర్యంలో ఇప్పటికీ ఏడు గ్రూపులకు ట్రయి నింగ్ ఇచ్చామని అన్నారు. ఇంకా నగరంలోని ప్రకాష్ నగర్, బిఆర్‌టిఎస్ రోడ్డులో కూడ శిక్షణ ప్రారంభించామని అన్నారు. ఈ కేంద్రాల్లో 100 మంది మహిళలు శిక్షణ తీసుకున్నారన్నార. ఆర్థికంగా మహిళలు ఎదగటం ద్వారానే ప్రత్యేకంగా గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ ప్రాంత మహిళలు కుట్టు శిక్షణా కేంద్రాన్ని వినియోగించుకొని తుపాధి సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా నాయకులు కమల, కె శ్రీదేవి, కె సరోజ,డివిజన్ నాయకులు రమ పాల్గొన్నారు.


కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన విజయ, కమల

చంద్రయాన్ విజయోత్సాహం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచం గర్వించదగ్గ చంద్రయాన్ 3 విజయవంతం అవ్వాలని కోరుతూ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు భారీ ఎత్తున తిరువూరు నడి వీధుల్లో బుధవారం ర్యాలీ నిర్వహించారు. జై ఇస్రో నినాదాలతో హోరెత్తించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ చక్రపాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: ఇస్రో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ చంద్రయాన్ 3తో మన దేశానికి గౌరవం కలగాలని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కోరారు.

వన్‌టౌన్ : చంద్రయాన్ విజయవంతంపై ఎస్‌కెపివివి స్కూల్ ఎన్సిసి విద్యార్థులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. సక్సెస్ సింబల్ చూపిస్తూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. రానున్న రోజుల్లో భారతదేశం తిరుగులేని దేశంగా మారబోతుందన్న ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్సిసి అధికారి బి. బ్రహ్మేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయుడు సోమ భరత్ కుమార్, ఉపాధ్యాయుల ప్రతినిధి చిట్టా రాజశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు జే ఆనందకుమార్ పాల్గొన్నారు.


విజయోత్సాహంలో విద్యార్థులు



జనసేన కార్యాలయంలో సంబరాలు...

గిడుగు రామ్మూర్తి జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురానున్నామని, అమ్మ భాష కమ్మదనాన్ని భావితరాలకు అందించాలన్నదే లక్ష్యమని రాష్ట్ర తెలుగు అధికార బాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు తెలిపారు. గిడుగు రామమూర్తి శతజయంతి ఉత్సవాల నిర్వహణపై తెలుగు అధికార బాషా సంఘం ఛైర్మన్ పి.విజయబాబు నగరంలోని కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుతో కలిసి బుధవారం మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. మీడియా ప్రతినిధులతో విజయబాబు మాట్లాడుతూ నేటి నుండి 29వ తేదీ వరకు వారం రోజులపాటు గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక మాధ్యమిక ఉన్నత విద్యా సంస్థల్లో గిడుగు రామ్మూర్తి రచనలకు సంబంధించి చర్చా కార్యక్రమాలు వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నామన్నారు.

విజయవాడ : ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు, తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహులు గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి వేడుకలు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. తొలుత ప్రకాశం పంతులు, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) కెవి సత్యవతి, అదనపు కమిషనర్ (జనరల్), పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు, త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అదనపు కమిషనర్ (జనరల్) శకుంతల, మేనేజర్ బి శ్రీనివాసరావు, అధికారులు మాట్లాడారు.


విలేకరులతో మాట్లాడుతున్న విజయబాబు, పక్కన కలెక్టర్ డిల్లీరావు

నందిగామ : నందిగామ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ అధికారి రవీంద్ర రావు ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ, రెవిన్యూ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ చేస్తున్న వైసిపి నాయకులు

బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వైనాట్ 175 నినాదంతో బుధవారం సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసంద్రంగా సాగిన ర్యాలీ ఆసాంతం జైజగన్ - జైజై జగన్ నినాదాలతో హెూరెత్తింది. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు రెట్టింపు చేసుకుంటూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాయని మండి పడ్డారు. మురీముఖ్యంగా నారా లోకేష్ కనీస అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని.. 11 అంశాలను ప్రస్తావిస్తే సమాధానం చెప్పకుండా మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, బాలిగోవింద్, కొంగితల లక్ష్మీపతి, కొండాయిగుంట మల్లేశ్వరి బలరాం, యరగొర్ల తిరుపతమ్మ, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అలంపూర్ విజయ్, ఆత్మకూరు సురేష్, ఒగ్గు విక్కీ, బంకా భాస్కర్, బత్తుల దుర్గారావు, బెవర నారాయణ, ఉమ్మడి వెంకట్రావు, నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, కుక్కల రమేష్, ఉద్దంటి సురేష్, అంగిరేకుల నాగేశ్వరరావు, మోదుగుల గణేష్, పిల్లి కష్ణవేణి, మేడేపల్లి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

దంతాల ఆరోగ్యం ముఖ్యం...

- దంత సమస్యలను నిరక్ష్యం చేయొద్దు
- చిగుళ్ల ఆరోగ్యమూ ముఖ్యమే
- డాక్టర్ మురళీస్ కృష్ణ డెంటల్ కేర్ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నోరు శుభ్రంగా లేకపోతే ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయి. చిగుళ్ల నొప్పి, పంటి నొప్పి, పళ్ల నుండి రక్తం కారడం, పళ్లు పుచ్చుపట్టిపోవడం, వంటివి అయితే మీరు ఆపంటి నొప్పిని భరించడమే కాదు. ఒకవేళ ఆదంతం తీసేయాల్సి వస్తే నలుగురిలో వెళ్లేందుకు ఇబ్బందిగా ఫీల్ అవుతారు. వీటన్నిటికీ గురికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ దంతాలపై శ్రద్ధ చూపి, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మురళీస్ శ్రీ కృష్ణ డెంటల్ కేర్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. నోరు శుక్రభంగా ఉండాలంటే దంతాలు పరిశుభ్రంగా ఉండటం అత్యంత అవసరమన్నారు. లేదంటే పళ్లు పుచ్చిపోవడం, నోరు వాసన రావడం, తిన్న ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం వంటి సమస్యలు వస్తాయన్నారు. దంతాలు ఆరోగ్యంగా ఉంటేఉ ఆరోగ్యంగా ఉన్నట్లు అన్నారు. ఎందుకంటే మనం తినే ఆహారమంతా నోటి నుండే పోతుందని, కనుక నోరు శుభ్రంగా ఉండటం తప్పనిసరి అన్నారు. నోరు శుభ్రంగా లేకపోతే ఎన్నో ఇతర అనారోగ్యాలు వస్తాయన్నారు. పంటి సమస్యలు పోషకాల లేమికి కూడా దారితీస్తాయన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో పంటి సమస్యలు ఉండటం వల్ల పోషకాహారం తినకుండా వారు బలహీనంగా మారతారన్నారు. ఓరల్ హెల్త్‌ను మెయిన్ టెయిన్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని అన్నారు. రోజూ రెండు సార్లు బ్రష్ చేసుకోవడంతో పాటు రెగ్యులర్‌గా డెంటల్ చెకప్స్ చేయించుకోవాలన్నారు.



బ్రష్ చేసేసమయంలో....

రోజూ బ్రష్ చేసుకునేటపుడు కొన్ని చిన్న విషయాలను గుర్తుంచుకుంటే పంటి సమస్యలను దూరం చేసుకోవచ్చన్నారు. కొంత మంది రుద్దినట్లు బ్రష్ చేస్తారని ఇలా బలవంతంగా చేసే బ్రషింగ్‌తో పంటిపైన ఉన్న సున్నితమైన ఎనామిల్ పొర డ్యామేజ్ అవుతుందన్నారు. దీనితో మీకు సెన్సిటీవిటీ సమస్య పట్టుకువస్తుందన్నారు. మరీ బండగా బ్రష్ చేయవద్దన్నారు. మరికొందరైతే నిముషాల తరబడి బ్రష్ చేస్తారని అలా అతిగా చేయవద్దన్నారు. కొంత మంది నామమత్రాంగా చేస్తారని ఇలా కాకుండా దంతాలను పరిశ్రుభంగ్రా రెండు నుమషాలు బ్రష్ చేసుకోవడం అవసరమని తెలిపారు.

చిగుళ్ల సంరక్షణ అవసరమే....

చాలా మంది దంతాలు బాగుంటే చాలు అనుకుంటారని కాని దంతాలతో పాటు చిగుళ్ళ కూడా ముఖ్యమైనవి అన్నారు తరచూ చిగుళ్ల రక్తం కారుతంఏట జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. కరకరలాడే పదార్థాలు తిన్నపుడు చిగుళ్ళ గాయాలపాలవుతాయన్నారు. ఏదైనా తిన్న తరువాత చిన్న చిన్న ముక్కలు పంటి మద్యన, చిగుళ్లపై పేరుకోకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిగుళ్లపై పదార్థాలు పేరుకుంటే ఇన్ఫెక్షన్లు, వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి తరచూ నీటితో పుక్కిలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా చేయడం వలన చిక్కుకున్న ఆహారం బయటకు వస్తుందన్నారు.

ఆహారాన్ని నమిలేందుకు దంతాలను వాడాలి...

ఆహారం నమిలి తినేందుకు మాత్రమే దంతాలను వాడాలన్నారు. ఓపెనర్‌గా, ప్యాకేజింగ్ టేపు తీసేందుకు , బట్టలు కుట్టేసమయంలో దారం తెంచేందుకు, నట్స్ పగులకొట్టేందుకు దంతాలను ఉపయోగించవద్దని అన్నారు. దంతాలు చాలా బలంగా ఉన్నాయని పదే పదే ఇటువంటి పనులు చేయడం వల్ల దంతాలు పాడయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏది ఏమైనా దంతాలతో పాటు,చిగుళ్ల కూడా సంరక్షించుకోవాల్సిన అవసం ఉందని, ప్రతి ఒక్కరూ దంతాలు, చిగుళ్లకు సంబంధించి ఎటువంటి సమస్యల వచ్చినా వెంటనే దంత వైద్యులను సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలన్నారు.